క్లుప్తంగా

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే



జామియా మసీదులో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి

తంబళ్లపల్లె : రంజాన్ పండుగ సందర్భంగా స్థానిక జామియా మసీదులో ముస్లిం మతపెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి హాజరయ్యారు. వారితో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్రపద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్, మల్లయ్యకొండ చైర్మన్ కెఆర్ మల్‌రెడ్డి, నాయకులు నరేంద్ర రెడ్డి, రెడ్డిహరి, పద్మనాభరెడ్డి, తాళ్లచంద్రశేఖర్, మల్లికార్జున, బాలక్రిష్టారెడ్డి, మెడికల్‌షాపు నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న డాక్టర్ శ్రీవిద్య

వాల్మీకిపురం : మండలంలోని చింతపర్తి గుంటి గంగమ్మ తిరునాల సందర్భంగా చింతపర్తి పిహెచ్‌సి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు డాక్టర్ శ్రీవిద్య తెలిపారు. శిబిరంలో వృద్ధులు, పిల్లలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఒళ్లు, తలనొప్పుల మాత్రలను పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

శంకరయ్య మృతికి ఎమ్మెల్యే నివాళి



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చింతల

వాల్మీకిపురం : వాల్మీకిపురం ఇండియన్ బ్యాంక్ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ శంకరయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మృతుడి స్వగృహమైన జబ్రావారిపల్లికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే చింతల వెంట రాయుడు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

91 శాతం పింఛన్లు పంపిణీ

పీలేరురూరల్ : మండలంలో 91 శాతం మంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో ఉపేంద్రరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. పింఛన్ దారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మండలంలో 9915 మంది పింఛన్‌దారులకు రూ. 2,90,92,000 పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మిగిలినవారికి ఒకట్రెండు రోజుల్లో అందజేసి వందశాతం పూర్తి చేస్తామన్నారు.

చెన్నరాయునిపల్లిలో రాష్ట్ర లోకాయుక్త

పెద్దతిప్పసముద్రం : రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి శుక్రవారం స్వగ్రామమైన మండలంలోని టి సదుం పంచాయతీ చెన్నరాయునిపల్లికి విచ్చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాసులు, ఎస్ఐ రవీంద్రబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ పీ.శ్రీనాథ్‌రెడ్డి, వీఆర్వో ఖాదర్‌బాషా తదితరులు లోకాయుక్తకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ నెల 13వ తేదీ వరకు లోకాయుక్త చెన్నరాయునిపల్లిలో విడిది చేస్తారని అధికారులు పేర్కొన్నారు.

ఘనంగా అమ్మవారికి బోనాలు సమర్పణ



విశేష అలంకరణలో గుంటి గంగమ్మ

వాల్మీకిపురం : మండలంలోని చింతపర్తి బాహుదానది ఒడ్డున వెలసిన శ్రీ గుంటి గంగమ్మ జాతర శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి బోణాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణ అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. చాందినీబండ్లు, అన్నదానం బండ్లు, పానకం బండ్లు ఊరేగించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

- ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి
- నివాళులర్పించిన ఆర్డీఓ హరిప్రసాద్, ప్రజాసంఘాల నాయకులు



వాల్మీకిపురం : నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



కేవీపల్లెలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

మదనపల్లె : స్వాతంత్ర్యసమరయోధుడు, సామాజిక న్యాయపోరాట యోధుడు, అణగారిన వర్గాల ఆశాదీపంగా దేశ మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఖ్యాతి పొందారని ఆర్డీఓ హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా సబ్ కలెక్టరేట్‌లో ఆర్డీఓ హరిప్రసాద్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రక్షణమంత్రిగా బాబు జగ్జీవన్‌రామ్ వేసిన బాటలు దేశాన్ని సురక్షితంగా ఉంచిందని అన్నారు. జీవితమంతా దేశం కోసం త్యాగం చేసి..బడుగు, బలహీనవర్గాలకు కృషిచేసిన నాయకుడు జగ్జీవన్‌రామ్ అన్నారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక వీసీకే పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా వీసీకే నేత పీటీఎం.శివప్రసాద్, రిటైర్డ్ ఎంఈఓ పోతబోలురెడ్డెప్ప, రిటైర్డ్ ఏఎస్పీ పెద్దయ్యలతో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే స్థానిక సీపీఐ కార్యాలయంలో దళితహక్కుల పోరాటసమితి జిల్లా అధ్యక్షులు మంచాలహరికుమార్ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి... అంటరానివారి శ్రేయస్సుకు జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం బాబు జగ్జీవన్‌రామ్ అంటూ కొనియాడారు. బహుజనసేన శ్రీచందు ఆధ్వర్యంలో స్థానిక గొల్లపల్లె రింగ్‌రోడ్డు సర్కిల్‌లో మహనీయుల స్ఫూర్తి ఉత్సవాల పేరుతో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కొండుపల్లి ఆనంద్, రాఘవేంద్రయాదవ్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక వివక్షతను రూపుమాపడానికి కృషి

పీలేరు : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్ అని వివిధ సంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం వివిధ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌లో బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూల మాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సామాజిక వివక్షతను రూపుమాపడానికి దృఢమైన పునాదులు వేశారన్నారు. దళితుల కుటుంబంలో పుట్టిన ఆయన దళితుల అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. వివిధ పోరాటాల ద్వారా జైలు జీవితం గడిపారన్నారు. భారత ప్రభుత్వంలో పలు శాఖలలో మంత్రిగా పని చేసి విశేష సేవలందించారని తెలిపారు. అలాగే స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు ధరణికుమార్, సుభాష్, మల్లికార్జున, రవీంద్ర, కృష్ణయ్య, హరినాథ్, గురవయ్య, శ్రీనివాసులు, ప్రసాద్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

బడుగు వర్గాల అభ్యున్నతికి కృషి

కేవీపల్లె : బడుగుల బలహీన వర్గాల అభివృద్ధికి బాబు జగ్జీవన్‌రామ్ ఎనలేని కృషి చేశారని దళిత సంఘం నాయకులు ముల్లంగి చంద్రయ్య అన్నారు. శుక్రవారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయ సాధనకు ఆయన పాటుపడ్డారని తెలిపారు. భారత ఉపప్రధానిగా పని చేసిన ఆయన గొప్ప రాజకీయ నాయకుడని పేర్కొన్నారు. కార్యక్రమంలో మల్లికార్జున, అశోక్, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి

వాల్మీకిపురం : స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెవివి అధ్యక్షులు ప్రభుచరణ్ మాట్లాడుతూ దళితుల ఆత్మగౌరవానికి జగ్జీవన్‌రామ్ ప్రతీకగా నిలిచారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కల్పన, ఉపాధ్యాయులు రామలక్ష్మమ్మ, ధనలక్ష్మమ్మ, ఫర్హాత్ కౌసర్, గిరిజారాణి, ప్రియాంక, శోభన, దివ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి

కలకడ : వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి బాబుజగ్జీవన్‌రాం అని నాయకులు కొనియాడారు. శుక్రవారం బాబుజగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా కలకడలో ఎంఆర్‌పీఎస్ మండలశాఖ అధ్యక్షులు హరినాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు వెంకట్రమణరెడ్డి, ఎంఎస్‌పి నాయకులు శ్రీనివాసులు, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధికారప్రతినిధి రామక్రిష్ణ, గండికోట వెంకటేష్ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, జివిరమణ, మల్లికార్జున, డాక్టర్ కుప్పస్వామినాయుడు, గంగాధర ఆంజినేయులు, దినేష్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రంలో..

పెద్దతిప్పసముద్రం : మండలంలో శుక్రవారం జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్ అని, దేశ ఉప ప్రధానిగా ఎనలేని సేవలందించారని ఎంపీపీ మహమూద్, డీసీఎంఎస్ మెంబర్ కేవీ రమణ, బాస్, వైఎస్సార్‌సీపీ నాయకులు కాట్నగల్లు రమణ, సాదిక్‌బాషా, మహబూబ్‌బాషా, శ్రీనివాసులు, వెంకటేష్, కదిరప్ప, గంగన్న తదితరులు పేర్కొన్నారు.



మదనపల్లె: సబ్ కలెక్టరేట్‌లో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆర్డీఓ హరిప్రసాద్



పీలేరు : ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్‌కు నివాళి



కలకడ : బాబుజగ్జీవన్‌రాం చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు



పెద్దతిప్పసముద్రంలో నివాళి అర్పిస్తున్న నాయకులు

మళ్లీ వచ్చేది జగనన్న సంక్షేమ ప్రభుత్వమే

ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్



వలసపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్, వైఎస్సార్ సీపీ నాయకులు

మదనపల్లె : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని మళ్లీ జగనన్న సంక్షేమ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొత్త ఇండ్లు పంచాయతీలోని ఉస్మాన్‌గనీ మసీదు ఏరియా, వలసపల్లె పంచాయతీ జన్నేవారిపల్లెలో శుక్రవారం వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి 58నెలల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. పలువురు వృద్ధులు, దివ్యాంగులను అప్యాయంగా పలుకరించారు. ఐదేళ్లుగా ఇంటివద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న వలంటీర్ వ్యవస్థపై విషం కక్కుతూ వారిపట్ల చంద్రబాబు సైంధవుడుగా మారాడన్నారు. చంద్రబాబు స్వార్థప్రయోజనాల కోసం చేస్తున్న కుట్ర రాజకీయాల వల్ల వలంటీర్లను విధుల నుంచి తప్పించడంతో నిన్నటి నెల వరకు సజావుగా జరిగిన ఇంటింటికీ పింఛన్ల పంపిణీ ఆగిపోయిందని, దీనివల్ల లక్షల మంది అవ్వాతాతలు, దివ్యాంగులు, వితంతు, అక్కాచెల్లెమ్మలు మండుటెండల్లో రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. పేదలు బాగుంటే చంద్రబాబు చూసి ఓర్వలేడని అన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం పరితపించే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా నిసార్‌అహ్మద్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆషియాబేగం, ఇర్ఫాన్, ఎంపీటీసీ రెడ్డెమ్మ, అమీరున్నీసా, మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకాచలపతి, యువనాయకులు బి.శశాంక్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కర్, మాజీ కోఆప్షన్ మెంబర్ ఇస్మాయిల్, గుండ్లూరురఫీ, రియాజ్, జన్నేసుబ్బయ్యనాయుడు, వలసపల్లె నాగరాజరెడ్డి, దండాలరవిచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన కోసం జగనన్నను గెలిపిద్దాం



ఎన్నికల ప్రచారంలో పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి

కేవీపల్లె : సంక్షేమ పాలన యథావిధిగా కొనసాగించడానికి మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపిద్దామని పీలేరు, కేవీపల్లె మండలాల వైఎస్సార్‌సీపీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సొరకాయలపేట పంచాయతీలోని వివిధ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సరికొత్తపథకాలు తీసుకొచ్చి ప్రజా సంక్షేమం కోసం విశేష కృషి చేశారన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఆర్థిక లబ్ధి పొంది సంతోషంగా ఉన్నారన్నారు. అలాంటి పథకాలు కొనసాగాలంటే మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇచ్చే బూటకపు హామీలు నమ్మరాదన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, మండల యూత్ కన్వీనర్ గజ్జెల శీన్‌రెడ్డి, పొత్తపు సతీష్‌రెడ్డి, రాస్ మల్లికార్జునరెడ్డి, విజయకుమార్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, అమరనాథ, సహదేవ, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇంటింటా ప్రచారం

కలికిరి : మండలంలోని మేడికుర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని శనివారం పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రమేష్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉదయం కొమ్మేపల్లి, మజ్జిగగొల్లపల్లి, సాయంత్రం ఉత్తరగడ్డ మాదిగపల్లి, కూకటిగొల్లపల్లి, పసలవాండ్లపల్లి, తూర్పు కురవపల్లి, పడమట కురవపల్లి గ్రామాల్లో పర్యటిస్తారన్నారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఫీవర్ సర్వే పటిష్టంగా నిర్వహించాలి

జిల్లా మలేరియా నివారణాధికారి వేణుగోపాల్



రాచవేటివారి పల్లెలో నీటి సంపును పరిశీలిస్తున్న జిల్లా మలేరియా నివారణాధికారి వేణుగోపాల్

నిమ్మనపల్లె : వైద్య ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ఫీవర్ సర్వే పటిష్టంగా నిర్వహించాలని జిల్లా మలేరియానివారణాధికారి వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం మండలంలోని రాచవేటివారిపల్లి లో ఫ్రై డే డ్రైడే కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమం అమలు చేస్తున్న తీరును పరిశీలించి సిబ్బందికి, తగు సూచలను చేశారు. ప్రతి శుక్రవారం గ్రామాలలో తప్పనిసరిగా డ్రైడే పాటించేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. నీరు ఎక్కువ రోజులు నిలువ లేకుండ చేయడం,పాత్రలపై మూతలు పెట్టడంపై అవగాహన కల్పించాలన్నారు .ఫీవర్ సర్వే లో జ్వరబాధితులను గుర్తించి వారిని హెల్త్ అండ్ వెల్నెస్ క్లినిక్ నందు మలేరియా, డెంగీ పరీక్షలు చేయించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత,దోమల ద్వారా వ్యాపించు వ్యాధుల పై అవగాహన కల్పించారు. వేసవి నేపథ్యంలో ప్రజలు వడదెబ్బకు గురి కాకుండ నీటిని బాగా తీసుకోవాలన్నారు. ఉదయం, సాయంకాలం వేళల్లో మాత్రమే పని చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ దేవేంద్ర ,కవిత,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతరలు సంస్కృతికి ప్రతీకలు



నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి

బి.కొత్తకోట : జాతరలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొండకింద కురవపల్లెలో జరిగిన జాతర ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. గంగమ్మకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక, మండలానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులతో సమావేశమయ్యారు. ఎన్నికల్లో స్థానిక నాయకత్వంగా బలంగా పనిచేయాలని కోరారు. ఐదేళ్లలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులు, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో ఎన్నికల్లో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచు ఉజ్జయిని సాంబశివ, నాయకులు పాల్గొన్నారు.

నీటి మట్టం సామర్థ్యాన్ని పరీక్షించాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ జగదీశ్వర్‌రెడ్డి

గుర్రంకొండ : వేసవికి ఎండలు మండుతుండడంతో గ్రామాల్లోని తాగునీటి బోర్లలో నీటి మట్టం సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు పరీక్షించాలని ఎంపీడీఓ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, మండల ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండుతున్న ఈ వేసవి తాపానికి గ్రామాల్లోని తాగునీటి బోర్లలో నీటి మట్టం తగ్గిపోతుందనే సమాచారం ఉందన్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, మండల ఇంజినీరింగ్ అసిస్టెంట్లు తప్పనిసరిగా ఆయా గ్రామాల్లోని ప్రతి బోరులో నీటి మట్టం స్థాయిని పరీక్షించాలన్నారు. ఇందులో ప్రభుత్వం ఆన్‌లైన్‌లో ప్రత్యేక యాప్ ఉంచిందన్నారు. ఈ యాప్‌లో పూర్తి స్థాయిలో వివరాలు ఉంచాలన్నారు. వేసవి ముగిసే వరకు గ్రామాల్లో తాగునీటి బోర్లపై పర్యవేక్షణ ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఓ నాగశివారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, మండల ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

8న చౌడేశ్వరిదేవి జ్యోతి ఉత్సవాలు

మదనపల్లె సిటీ : స్థానిక నీరుగట్టువారిపల్లెలోని చౌడేశ్వరిదేవి జ్యోతి ఉత్సవాలు ఈనెల 8 నుంచి నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పు రామచంద్ర తెలిపారు. 8న ఉత్సవాలు ప్రారంభిస్తామన్నారు. 9న ఉగాది పురస్కరించుకుని జ్యోతి ఉత్సవాలు, 10న ఉట్ల తిరునాల, 11న జ్యోతి ప్రసాద వినియోగం జరుగుతుందన్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

జీతాలు చెల్లించాలని వినతి



ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు

మదనపల్లె సిటీ : ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేసే పారిశుధ్య కార్మికుల జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఏఐసీటీయూ ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఐదు నెలలుగా జీతాలు చెల్లించలేదని, బకాయిల జీతాలు వెంటనే చెల్లించాలని యూనియన్ జిల్లా కన్వీనర్ బి.వెంకటేష్ తెలిపారు. జీఓ ప్రకారం రూ.18 వేలు ఇవ్వాల్సి ఉండగా రూ.11 వేలు ఇవ్వడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎం.లక్ష్మీదేవి, పి.లక్ష్మమ్మ,ఎల్లన్న, సరస్వతమ్మ, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

మదనపల్లె : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ ఎన్నికల ఇన్‌చార్జ్ అరుణ్‌సింగ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రామతులసీ కల్యాణ మండపంలో బీజేపీ రాజంపేట పార్లమెంటరీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్, మాజీ ముఖ్యమంత్రి, ఎంపీ అభ్యర్థి నల్లారికిరణ్‌కుమార్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతురమేష్, బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్, కార్యదర్శి యల్లంపల్లెప్రశాంత్, సీనియర్ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరుణ్‌సింగ్ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత కేటాయించిన నిధుల గురించి ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు.

సంక్షేమ ప్రదాతను గెలిపించుకుందాం

పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



ఎన్నికల ప్రచారంలో కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, తదితరులు

కలికిరి : ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే, పేదలు సుభిక్షంగా ఉండాలంటే మళ్లీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కోరారు. మండలంలోని మేడికుర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎద్దులవారిపల్లి, మేడికుర్తి, రేగుంటవారిపల్లి, ఓబులేషుపురం, ఆసాదివారిపల్లి, సన్యాసివారిపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే చింతల గడప గడపకు వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సదర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ కుల, మత, రాజకీయాలతీతంగా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఎటువంటి సిఫారస్సులు, దళారీ వ్యవస్థకు తావులేకుండా నేరుగా ప్రభుత్వం లబ్ధి చేకూర్చిందన్నారు. గత ఎన్నికల సమయంలో జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయడం, ప్రతి కుటుంబంలోనూ జగన్ వల్ల లబ్ధి చేకూరి ఉంటేనే ఓటు వేయమని ధైర్యంగా అడుగుతున్న ముఖ్యమంత్రిని ప్రజలు తిరిగి గెలిపించాలని కోరారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న తనను ఎమ్మెల్యేగా, రాజంపేట పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్ రెడ్డిలను తిరిగి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

వలంటీర్లంటే ప్రతిపక్షాలకు అలుసా.. భయమా ?

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన వలంటీరు వ్యవస్థతో వలంటీర్లు 50 నెలలకు పైగా ప్రజలకు నిస్వార్థ సేవలందించారన్నారు. అటువంటి వలంటీర్ల సేవలను అడ్డుకుని పండుటాకులు రోడ్డున పడేలా చేసిన ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుకు ఓటర్లు తమ ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే అన్నారు. గడప గడపకు ప్రచారంలో భాగంగా గ్రామాల్లో వృద్ధులు, వికలాంగులు, మహిళలు పెద్ద ఎత్తున తమకు మొరపెట్టుకోవడం జరుగుతోందని ఎమ్మెల్యే మీడియాకు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 66 లక్షల మంది ఫించను దారులను ఇబ్బంది పెట్టిన చంద్రబాబుకు పండుటాకుల ఉసురు తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌కుమార్‌రెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రత్నశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు నాగవేణి, వెంకటరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు అల్లాబక్షు, నాయకులు రాహుల్‌చక్రవర్తిరెడ్డి, డాక్టర్‌ఏవీ రమణ, సతీష్‌రెడ్డి, ఎస్టీడి హరి, శివాజీ, మధుసూదన్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, అనీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి

గుర్రంకొండ : జగనన్నను మరోసారి ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేయాలని చింతల సాయికృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎల్లుట్ల పంచాయతీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే రామచంద్రారెడ్డిలకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి చొరవ చూపే నాయకులను ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ ఛైర్మెన్ శివారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ సింగసెట్టి రెడ్డికుమార్, ఎంపీటీసీ రాజగోపాల్, నాయకులు ఆనంద, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి

కలకడ : రాష్ట్ర అభివృద్ధి కోసం మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, అలాగే ఎంపీగా పివి మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యేగా చింతల.రామచంద్రారెడ్డిలను గెలిపించాలని వాల్మీకిపురం మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చింతల శివానందరెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని కె.బాటవారిపల్లె, బిసి కాలనీ, చలమయ్యగారిపల్లె, కె.మాదిగపల్లె, అక్కన్నగారికోట, కొత్తగాండ్లపల్లె, గరడప్పగారిపల్లె, ఆంజనేయవడ్డిపల్లె, తదితర గ్రామాలలో పర్యటించి ఇంటింట ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, సింగల్ విండో అధ్యక్షుడు వెంకట్రమణరెడ్డి, కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, నాయకులు రవికుమార్, షౌవత్‌అల్లీఖాన్, కెఎస్ మస్తాన్, జిలానీ, అంజన్‌కుమార్, జయప్రకాష్, సుధాకర, సుల్తానీబాషా, భాస్కర్, జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

గెలుపే ధ్యేయంగా ముందుకు సాగుదాం



మాట్లాడుతున్న ఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి

వాల్మీకిపురం : వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయంగా మనమందరం కలసి ముందుకుసాగుదామని ఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని హరీష్ రెడ్డి అతిథి గృహంలో తాటిగుంటపల్లి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అండగా నిలిచి, వచ్చే 2024 సాధారణ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని, ఎంపీగా మిథున్ రెడ్డిని గెలిపించుకుందామన్నారు. గ్రామాల్లో ప్రజాపాలన అందించిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీయేనన్నారు. రాష్ట్రస్థాయి సచివాలయంతో సమానంగా గ్రామస్థాయి సచివాలయం ఏర్పాటుతో ఇంటింటికి ప్రభుత్వ సేవలు చేరువయ్యాయన్నారు. ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగేశ్వర నాయుడు, నాయకులు చందు, కేశవ, దాము, శంకర, చిన్నా, పాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.